


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గురువారం 31 జూలై 2025 పేజీలు 07

ఆదిలాబాద్

మంచిర్యాల

నిర్మల్ - కొమరం భీం

ఆసిఫాబాద్


### ప్రభుత్వ సంక్షేమ వసతి గృహ విద్యాసంస్థల్లో విద్యార్థులకు

# ఉత్తమ విద్య, వసతులు అందించేందుకు చర్యలు

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ ప్రతినిధి, జూన్30 , సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహ విద్యాసంస్థల్లో విద్యార్థులకు ఉత్తమ విద్య,



వసతులు అందించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు.బుధవారం ఖానాపూర్‌లోని ప్రభుత్వ గిరిజన బాల, బాలికల వసతి గృహాలను ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్‌తో కలిసి కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

మిగితా2లో



### ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులు

# త్వరగా పూర్తి చేయాలి

**• విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు • విద్యార్థులకు సకాలంలో మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించాలి • విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి • పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి • జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజా ఆరోగ్యం దృష్ట్యా ప్రభుత్వం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం దృష్ట్యా వైద్య రంగాన్ని బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో స్థానిక ప్రజలకు మరింత వేగవంతమైన మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణాన్ని చేపట్టిందని తెలిపారు. అధికారులు నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎస్.ఐ. శ్వేతతో కలిసి సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, మధ్యాహ్న భోజన నాణ్యత, తరగతి గదులు, హాజరు పట్టిక, పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థులకు సకాలంలో మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, శుద్ధమైన త్రాగు నీటిని ఇవ్వాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.

మిగితా. 2లో



### ఆకాంక్షిత నుండి అభివృద్ధి వైపుకు తీసుకువెళ్లేలా

# అధికారులు సమన్వయంతో కృషి చేయాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

సంపూర్ణత అభియాన్‌లో జిల్లా బ్లాక్, తిర్యాణి బ్లాక్ ను ఆకాంక్షిత నుండి అభివృద్ధి వైపుకు తీసుకువెళ్లేలా ఉద్యోగులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారితో కలిసి సంపూర్ణత అభియాన్‌లో భాగంగా జిల్లా బ్లాక్, తిర్యాణి బ్లాక్ పరిధిలోని క్షేత్రస్థాయి సిబ్బంది, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంపూర్ణత అభియాన్‌లో జిల్లా బ్లాక్, తిర్యాణి బ్లాక్ ను జాతీయస్థాయిలో 5వ ర్యాంక్, దక్షిణాది రాష్ట్రాలలో మొదటి ర్యాంక్ రావడంతో క్షేత్రస్థాయిలో కృషిచేసిన ప్రతి ఉద్యోగి, అధికారులకు శుభాకాంక్షలు తెలుపుతూ ఇదే పూర్తిగా బ్లాక్‌లను ఆకాంక్షిత నుండి అభివృద్ధి దిశలో తీసుకువెళ్లేందుకు అందరూ సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. పూర్ణత అభియాన్ పథకం క్రింద వైద్య, విద్య, వ్యవసాయ రంగాల అభివృద్ధి, ఆధ్వర్యంలో గర్భిణులు, బాలింతలు, పిల్లలకు పౌష్టిక ఆహారం అందించడం, వైద్య శాఖ ఆధ్వర్యంలో 30 సంవత్సరాల వయసు దాటిన ప్రతి ఒక్కరికి హైపర్ టెన్షన్, డయాబెటిస్, క్యాన్సర్ వంటి వ్యాధులపై పరీక్షలు నిర్వహించడం, విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,

మిగితా2లో

### ఎమ్మార్వో కార్యాలయాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్

**జన్నారం, జూలై 30, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం ఎమ్మార్వో కార్యాలయాన్ని బుధవారం మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య ఆకస్మికంగా సందర్శించారు. జిల్లా అదనపు కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టి మొదటిసారి జన్నారం ఎమ్మార్వో కార్యాలయానికి వచ్చిన అదనపు కలెక్టర్ చంద్రయ్యకు ఎమ్మార్వో రాజ మనోహర్ రెడ్డి, డిటి రామ్మోహన్,ఆర్ ఐలు గంగరాజా, భానుచందర్‌లు పుష్పగుచ్చం




అందజేసి స్వాగతం పలికారు. అనంతరం అదనపు కలెక్టర్ చంద్రయ్య రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మండల పరిస్థితులను ఎమ్మార్వో రాజ మనోహర్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు.

# మహిళ సమాఖ్య భవనాల నిధులు ఇతర వాటికి మళ్ళించారు

**- మహిళా సమైక్య సంబరాల్లో మహిళలను కించపరిచారు.**



**బెల్లంపల్లి, జూలై 30, సూర్య మేజర్ న్యూస్:**

ఇటీవల బెల్లంపల్లి పట్టణంలోని ఆర్పి గార్డెన్స్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో జిల్లా అధికారులు, కాంగ్రెస్ నాయకులు మహిళా సమైక్య సభ్యులను కించ పరిచారని తాండూర్ మాజీ ఎంపీపీ మాసాడి శ్రీదేవి, నెన్నెల మాజీ జెడ్పీటీసీ సింగతి శ్యామలలు తెలిపారు. బుధవారం బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గత ప్రభుత్వం 23 గ్రామ సమాఖ్య భవనాలను, ఐదు మండల సమాఖ్య భవనాలను మంజూరు చేసిందని వారు తెలిపారు. గ్రామ సమాఖ్య భవనాలకు ఒక్కొక్క దానికి రూ,,18 లక్షల రూపాయలు, మండల భవనాలకు రూ,, 25 లక్షలు కేటాయించి నిర్మాణ పనులు ప్రారంభించారని తెలిపారు. ప్రస్తుతం ఈ నిధులను కమీషన్లకు కక్కుర్తి పడ్డ కాంగ్రెస్ నాయకులు మళ్లించారని పేర్కొన్నారు. నేడు గ్రామ,మండల సమైక్య భవనాలు అర్థాంతరంగా నిలిచిపోవడానికి కాంగ్రెస్ నాయకులే కారణమని వారు ఆరోపించారు. అంతే కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడుస్తున్నా బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవీ మహిళలకు కేటాయించినప్పటికీ ఈ పదవిని మహిళలకు ఎందుకు ఇవ్వలేదని జిల్లా అధికార యంత్రంగాన్ని ప్రశ్నించారు. మహిళలను కోటీశ్వరులను చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించడం కాదని స్థానికంగా మహిళా శక్తి భవనాల నిర్మాణాలకు నిధులు విడుదల చేయాలని బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని మహిళలకు అప్పగించాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట నిరవధిక ఆందోళన కార్యక్రమాలు వంటా, వార్పు కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నెన్నెల మాజీ ఎంపీపీ ఎస్. రమాదేవి, మాజీ ఎంపీటీసీలు దుగుట స్వప్న రాణి, మంజుల రెడ్డి, మంగా, గోమాస స్వాతి తదితరులు పాల్గొన్నారు.

### రేషన్ కార్డులను పంపిణీ చేసిన

# జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే



**ఆదిలాబాద్,జులై30,సూర్య మేజర్ న్యూస్ :**

ఇచ్చోడ,బోథ్ మండలంలోని రైతువేధికలోలో బుధవారం ఏర్పాటు చేసిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా, బోథ్ నియోజక వర్గం శాసన సభ్యులు అనిల్ జాదవ్ ముఖ్య అతిధులుగా పాల్గొని లబ్దిదారులకు రేషన్ కార్డుల పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా, బోథ్ శాసన సభ్యులు అనిల్ జాదవ్ మాట్లాడుతూ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని, అర్హులైన వారికి రేషన్ కార్డులు రాకపోతే దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.రేషన్ కార్డులు వలన పేద ప్రజలకు లబ్ధి చేకూరుతుందని అన్నారు.ప్రభుత్వం దొడ్డు బియ్యం కాకుండా సన్నబియ్యం పంపిణీ చేస్తుందని, లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఎవరైనా రేషన్ బియ్యాన్ని అమ్మితే వారి రేషన్ కార్డు ను రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా అర్హులైన లబ్దిదారులు ఆడిషన్స్, కొత్త కార్డులు ఇచ్చోడ 152, సిరికొండ 61. మొత్తం 213 బోథ్ 73, నెరడిగొండ 35, సొనాల 104 , మొత్తం 212 లబ్దిదారులకు కలెక్టర్, ఎంఎల్ఏ, అదనపు కలెక్టర్ , లైబ్రరీ ఛైర్మెన్ మల్లెపూల నర్సయ్య,ఆత్మ ఛైర్మెన్ రాజుయదవ్, ఏఎంసి. ఛైర్మెన్ గంగారెడ్డిలు రేషన్ కార్డుల పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో స్రవంతి,తహసిల్దార్ సుభాష్ చందర్, ఎంపిడిఓ,, రెవెన్యూ ,పౌరసరఫరాల శాఖ అధికారులు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
గురువారం 31 జూలై 2025

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

**- విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు - విద్యార్థులకు సకాలంలో మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించాలి- విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి - పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మొదటి పేజీ తరువాయి....**

వర్షాకాలం దృష్ట్యా వ్యక్తిగత పరిశు భ్రత, ఆహారం తీసుకునే ముందు చేతులు శుభ్రపరచుకోవడం వంటి అంశాలను విద్యార్థులకు వివరించాలని, పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే విధంగా ఉపాధ్యాయులు విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పాఠశాలలో కొనసాగుతున్న మూత్రశాల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని, విద్యార్థులకు మంజూరైన స్పోర్ట్స్ కిట్లను అందించి క్రీడారంగంలో రాణించే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని,సమయం పాలన పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని తెలిపారు.మండల కేంద్రంలోని శ్రీలక్ష్మి ఫెర్టిలైజర్ దుకాణాన్ని సందర్శించి స్టాకు నిల్వలు,ధరల పట్టిక,రశీదు పుస్తకాలను పరిశీలించారు.రైతులకు విక్రయించిన వాటికి సంబంధించి రశీదు జారీ చేయాలని, దుకాణం ఎదుట ధరల పట్టిక,స్టాకు నిల్వల వివరాలు తప్పనిసరిగా ప్రదర్శించాలని తెలిపారు. నకిలీ, నిషేధిత విత్తనాలు, ఎరువుల విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.డి.సి.ఎం.ఎస్. రైతు సేవా కేంద్రాన్ని సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. మండలంలోని బూరుగుపల్లి గ్రామాన్ని సందర్శించి గ్రామంలో పారిశుద్ధ్యం, త్రాగునీటి సరఫరా అంశాలను పరిశీలించారు.వర్షాకాలం అయినందున పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, దోమల వృద్ధిని అరికట్టేందుకు నీటి నిల్వలను తొలగించడంతో పాటు ఆయిల్ బాల్స్, బయోటెక్ స్ప్రే పిచికారి చేయాలని తెలిపారు. ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిరుపేదల కొరకు ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధి పొందిన లబ్దిదారులు తమ ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించాలని, నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకోవాలని తెలిపారు. అనంతరం, జిల్లా వ్యవసాయ అధికారి భుక్య ఛత్రు, తహసిల్దార్ సదానందంతో కలిసి మండలంలోని దాంపూర్ గ్రామంలో గల అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి పరిసరాలు, ఆహార నాణ్యత, రిజిస్టర్లను పరిశీలించారు. గర్భిణులు, బాలింతలు, పిల్లల సంక్షేమం కోసం ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా చర్యలు తీసుకుంటుందని, పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సమయానుసారంగా పిల్లల ఎత్తు, బరువు పరిశీలించి ఎదుగుదల లోపం ఉన్న పిల్లలను గుర్తించి అవసరమైన మందులు, పోషకాహారం అందించి సాధారణ స్థితికి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గర్భిణులకు గర్భస్థ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, వైద్య పరీక్షలపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఆరోగ్య ఉప కేంద్రం నిర్మాణం కోసం అనువైన స్థలాన్ని గుర్తించేందుకు స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ వసతి గృహ విద్యాసంస్థల్లో విద్యార్థులకు ఉత్తమ విద్య, వసతులు అందించేందుకు చర్యలు

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**మొదటి పేజీ తరువాయి...**

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రైవేట్ విద్యాసంస్థలకు ఏమాత్రం తీసిపోని నాణ్యమైన విద్యను అందించాలని అధికారులను ఆదేశించారు. పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు, ఉదయం-సాయంత్రం స్టడీ అవర్స్ నిర్వహించాలని సూచించారు. సిలబస్‌ను నిశ్చిత సమయంలోగా పూర్తి చేయాలని చెప్పారు. వంటగదిని పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన, నాణ్యమైన భోజనం అందించాలన్నారు. కూరగాయలు, వంట సామాగ్రిని పరిశుభ్రంగా నిల్వ ఉంచాలన్నారు. పాఠశాలల పరిసర ప్రాంతాల్లో వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పారిశుద్ధ్యాన్ని కట్టుదిట్టంగా నిర్వహించాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తినా, తక్షణమే మెరుగైన చికిత్స అందించాలన్నారు. రాత్రి వేళల్లో ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులకు అందుబాటులో ఉండాలన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వసతి గృహాల్లో విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా ఉండేందుకు ప్రభుత్వం అన్ని వసతులు కల్పిస్తోందని తెలిపారు. అధికారులందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, వసతి గృహాల్లో సమస్యలు తలెత్తిన వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.అనంతరం కలెక్టర్ భవిత కేంద్రంను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ తనిఖీల్లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, మండల ప్రత్యేక అధికారి జీవరత్నం, తహసీల్దార్ సుజాత, ఎంపిడిఓ సునీత, అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆకాంక్షిత నుండి అభివృద్ధి వైపుకు తీసుకువెళ్లేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**మొదటి పేజీ తరువాయి...**

ఏకరూప దుస్తులు అందజేసి పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవడం, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో భూసార పరీక్షలు నిర్వహించి రైతులకు కార్డులు జారీ చేయడం, వ్యవసాయ సాగులో అవసరమైన మందులు, యూరియా మోతాదులో వాడకంపై అవగాహన కల్పించడం, మహిళా సంఘాలలో నమోదు కాని వారిని గుర్తించి సభ్యులుగా చేర్పించి వారందరికీ ప్రమాద బీమా కల్పించడం వంటి వాటిపై క్షేత్రస్థాయిలో పనిచేసే పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ, ఆశ, ఆరోగ్య కార్యకర్తలు, ఎ.ఈ.ఓ. టీచర్ల కృషి ఎంతో ఉందని తెలిపారు. అన్ని శాఖల మధ్య సమన్వయంతో కృషిచేసి అభివృద్ధి వైపు తీసుకువెళ్లాలని ఆకాంక్షించారు. సంపూర్ణత అభియాన్ లో జిల్లా, తిర్యాణి బ్లాక్ లను జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకు రావడంలో కృషి చేసిన వారందరికి ప్రపంచ పత్రాలు అందజేశారు. అంతకుముందు ఆకాంక్షత కార్యక్రమంలో భాగంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాళ్లను పరిశీలించి మార్కెటింగ్ సౌకర్యానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. తిర్యాణి బ్లాక్ మంచి ర్యాంకు సాధించడంలో విశేషంగా కృషి చేసిన సంపూర్ణత అభియాన్ సమన్వయకర్త మణివేలును ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, తిర్యాణి మండల పరిషత్ అభివృద్ధి అధికారి మల్లేష్, మణివేలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలకు రేషన్ కార్డులే ప్రామాణికం

**- ఆదిలాబాద్ జిల్లా శాసనమండలి సభ్యులు దండే విఠల్**

**పెంచికల్ పేట,జులై 30, సూర్య మేజర్ న్యూస్ :**

అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో రేషన్ కార్డులు ప్రామాణికంగా నిలుస్తాయని ఆదిలాబాద్ జిల్లా శాసనమండలి సభ్యులు దండే విఠల్ అన్నారు. గురువారం జిల్లాలోని పెంచికల్ పేట మండల



కేంద్రంలో గల రైతు వేదికలో ఏర్పాటు చేసిన నూతన రేషన్ కార్డుల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా లతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు చేరడంలో రేషన్ కార్డులే ప్రామాణికంగా నిలుస్తాయని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో అర్హులైన వారి నుండి రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు సేకరించి క్షేత్రస్థాయిలో విచారించి అర్హులైన పేదవారికి ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేసిందని తెలిపారు. సుదీర్ఘకాలం తర్వాత ప్రభుత్వం రేషన్ కార్డులు అందిస్తుందని, ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలు మహాలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, ఆరోగ్యశ్రీ పథకం వంటి సంక్షేమ ఫలాలు అందుతాయని తెలిపారు. ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని 5 లక్షల రూపాయల నుండి 10 లక్షల రూపాయల వరకు పెంచడం జరిగిందని తెలిపారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని, వివాహం అయినవారు, పిల్లల పేర్లను రేషన్ కార్డులలో నమోదు కొరకు మీ సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకున్నట్లయితే తహసిల్దార్, సిబ్బంది క్షేత్రస్థాయిలో విచారణ జరిపి అర్హులైన వారికి రేషన్ కార్డులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పెంచికల్ పేట మండలానికి 109 నూతన రేషన్ కార్డులు, 124 మంది సభ్యుల పేర్లు రేషన్ కార్డులలో నమోదు చేసి రేషన్ కార్డులను లబ్ధిదారులకు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ప్రతి రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం చౌక ధరల దుకాణాల ద్వారా ఉచితంగా పంపిణీ చేస్తుందని, లబ్ధిదారులు సన్నబియ్యంను సద్వినియోగం చేసుకోవాలని,సన్న బియ్యంపక్కదారిపట్టకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.అనంతరం లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పుష్పలత, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆల్బర్ట్, పౌరసరఫరాల శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ ,జులై 30, సూర్య మేజర్ న్యూస్ :**

అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని





జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. బుధవారం ఖానాపూర్ మండలంలోని సత్తెనపెల్లి గ్రామ రైతు వేదికలో నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్‌తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం మంజూరు చేసిన కొత్త రేషన్ కార్డులు పేదలకు వరంగా మారాయన్నారు. ఖానాపూర్ మండలంలో మొత్తం 1,669 కొత్త కార్డులు జారీ చేయడంతో పాటు 2,532 కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లు చేర్చడం జరిగింది. వచ్చే నెల నుంచే లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు. ఇంకా అర్హులైన వారు మిగిలి ఉంటే, వారు దరఖాస్తు చేసుకోవచ్చని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని తెలిపారు. ఇప్పటివరకు మండలంలో మొత్తం 4201 కొత్త కార్డులు మంజూరయ్యాయని వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ, గత పదేళ్లుగా కొత్త కార్డుల మంజూరుల్లేక ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. పెన్షన్లు, రైతు రుణమాఫీ, యువకిరణాలు వంటి పథకాలు కార్డుల లేకపోవడంతో అర్హులకు మంజూరు కాలేదన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం మహిళలకు వడ్డీ లేని రుణాలు, మహాలక్ష్మి ఫ్రీ బస్సు, 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు, రూ.500కి గ్యాస్, ఆరోగ్యశ్రీ వంటి పథకాలను విజయవంతంగా అమలు చేస్తోందని తెలిపారు.నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కడెం ప్రాజెక్టు మారమ్మత్తులకు 9కోట్ల 40 లక్షలు, సదర్మాట్ కెనాల్ మరమ్మతులకు రూ.39 లక్షలు, ఖానాపూర్ పట్టణానికి త్రాగునీటి సదుపాయం కోసం అమృత్ పథకం కింద రూ.20 లక్షలతో పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు.కార్యక్రమం అనంతరం కలెక్టర్, శాసనసభ్యులు కలిసి మహిళలకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు. అలాగే మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఇందిరా మహిళ పథకం కింద మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భూషణ్, వైస్ చైర్మన్అ మాజీద్, పి ఏ సి ఎస్ చైర్మన్ శ్రీనివాస్, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డిఎస్ఓ రాజేందర్, తహసీల్దార్ సుజాత, ఎంపీడీవో సునీతతో పాటు పలువురు అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సిబ్బంది తన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలి

**- జిల్లా డిప్యూటీ వైద్య, ఆరోగ్య అధికారి**

**కాసిపేట, జూలై 30,సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా డిప్యూటీ వైద్య, ఆరోగ్య అధికారి బుధవారం సందర్శించారు. కార్యక్రమంలో భాగంగా రోగుల రిజిస్టర్, ల్యాబ్, వార్డ్, మెడిసిన్ స్టాక్, శానిటేషన్ పరిస్థితులు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు సమర్ధవంతమైన పర్యవేక్షణ నియమిత వైద్య సేవలు ప్రబల జ్వరాల నివారణ కోసం ప్రతి సిబ్బంది తన బాధ్యతను నిబద్దతతో నిర్వర్తించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల్లో అవగాహన పెంచేందుకు హెల్త్ క్యాంపులు నిర్వర్తించాలని సూచించారు మండలంలోని మామిడి గూడ గ్రామంలో డెంగ్యూ పాజిటివ్ కేసును సందర్శించి, వారి ఆరోగ్య పరిస్థితి వివరాలు తెలుసుకున్నారు. ఇంటింటి డ్రైడే,కాలువ వద్ద టేమిఫాస్ స్ప్రే చేయించారు. సీజనల్ వ్యాధుల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.



# చట్టాలపై విద్యార్థులు అవగాహన ఉండాలి

## -జూనియర్ సివిల్ జడ్జి సాయికిరణ్

**లక్షెట్టిపేట, జూలై 30, సూర్య మేజర్ న్యూస్ :**

చట్టాలపై విద్యార్థులు అవగాహన ఉండాలని జూనియర్ సివిల్ జడ్జి సాయికిరణ్ అన్నారు. బుధవారం గురుకుల పాఠశాలలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి




మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యలో రాణించి సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించలన్నారు. రాజ్యాంగం ప్రసాదించిన హక్కుల గురించి తెలుసుకొని బాధ్యతతో సమాజంలో నడుచుకోవాలని సూచించారు. మానసిక స్థైర్యాన్ని కలిగి ఎలాంటి సమస్యనైనా ఎదురించాలని సూచించారు. నేటి విద్యార్థులే రేపటి నవ సమాజ నిర్మాణకులని తగు ఉదాహరణలతో విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు పాఠాలతో పాటు మనోధైర్యాన్ని పెంచే శిక్షణలు కూడా ఇవ్వాలని కళాశాల సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొమిరెడ్డి సత్తన్న, సీనియర్ న్యాయవాదులు గడికొప్పుల కిరణ్, ఎన్. రాజేశ్వర్, జి. పద్మ సిహెచ్..శివకుమార్, ప్రిన్సిపల్ రమా కల్యాణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భవిత కేంద్రం ఆకస్మిక తనిఖీ

### -ఆశ్రమ పాఠశాల సందర్శన

### -నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**ఖానాపూర్ టౌన్ జూలై 30 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఖానాపూర్ పట్టణంలోని భవిత కేంద్రమును ఆకస్మికంగా తనిఖీ చేసినారు. భవిత కేంద్రంలో గల పిల్లల వివరాలను, బోధించే విధానాలను, బోధన పరికరాలను, స్పీచ్ థెరపీ, ఫిజియోథెరపీ కి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం దగ్గరలో గల గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను స్థానిక





ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ తో కలిసి సందర్శించారు. విద్యార్థినిలచే పుస్తక పఠనం చేయించి, గణిత సమస్యను బ్లాక్ బోర్డ్ మీద చేయించి సంతృప్తి వ్యక్తం చేసినారు. విద్యార్థినిలు మంచిగా చదువుకొని, ఉన్నత చదువులు చదివి, సమాజంలో మంచిగా జీవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జీవరత్నం, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, ఎంపీడీవో సునీత, ఎంఈఓ సంధ్యారాణి, భవిత కేంద్రం ఐ.ఈ.ఆర్.పి లు కే లక్ష్మి, దుర్గం శంకర్ తదితరులు ఉన్నారు.

### రాజ్యాంగం పై అవగాహన ఉండాలి. డి వి ఎం సి శశికాంత్

**తలమడుగు జులై 30 సూర్య మేజర్ న్యూస్:**

ప్రతి ఒక్కరికి చట్టాలపై అవగాహన ఉండాలని తాసిల్దార్ రాజ్ మోహన్ అన్నారు. తలమడుగు మండలంలోని సుంకిడి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రజలకు చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ డివిఎంసి సభ్యులు ఐండ్ల శశికాంత్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ప్రజలందరికీ కూడా భారత రాజ్యాంగంపై అవగాహన ఉండాలని సూచించారు. అందులోని ముఖ్యమైన మనిషికి ఓ రక్షణగా నిలిచే పౌర హక్కులు, ప్రాథమిక హక్కులు పై ప్రజలకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు. ప్రతి నెల చివరి తేదీ రోజు మండల అధికారుల సమక్షంలో పౌర హక్కుల దినోత్సవం జరుపుకుంటూ ఆ రోజు ప్రజలకు హక్కులపై అవగాహన కల్పిస్తూ ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్, ఆర్ ఐ రోహిదాస్, పంచాయతీ కార్యదర్శి గ్రామస్తులు పాల్గొన్నారు.



# నిరుపేదలకి ప్రభుత్వ రాయితీ పథకాలకు రేషన్ కార్డు కీలకం-ఎమ్మెల్సీ దండే విఠల్

**కాగజ్ నగర్, జులై 30, సూర్య మేజర్ న్యూస్ :**

అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో రేషన్ కార్డులు ప్రామాణికంగా నిలుస్తాయని ఆదిలాబాద్ జిల్లా శాసనమండలి సభ్యులు దండే విఠల్ అన్నారు. గురువారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని సిర్పూర్ నియోజకవర్గంలోనీ పెంచికల్ పేట మండల కేంద్రంలో గల రైతు వేదికలో ఏర్పాటు చేసిన నూతన రేషన్ కార్డుల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు చేరడంలో రేషన్ కార్డులే ప్రామాణికంగా నిలుస్తాయని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో అర్హులైన వారి నుండి రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు సేకరించి క్షేత్రస్థాయిలో విచారించి అర్హులైన పేదవారికి ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేసిందని తెలిపారు. సుదీర్ఘకాలం తర్వాత ప్రభుత్వం రేషన్ కార్డులు అందిస్తుందని, ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలు మహాలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, ఆరోగ్యశ్రీ పథకం



వంటి సంక్షేమ ఫలాలు అందుతాయని తెలిపారు. ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని 5 లక్షల రూపాయల నుండి 10 లక్షల రూపాయల వరకు పెంచడం జరిగిందని తెలిపారు. జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ, రేషన్‌కార్డుల జారీ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని, వివాహం అయినవారు, పిల్లల పేర్లను రేషన్ కార్డులలో నమోదు కొరకు మీ సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకున్నట్లయితే తహసిల్దార్, సిబ్బంది క్షేత్రస్థాయిలో విచారణ జరిపి అర్హులైన వారికి రేషన్ కార్డులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పెంచికల్ పేట మండలానికి 109 నూతన రేషన్ కార్డులు, 124 మంది సభ్యుల పేర్లు రేషన్ కార్డులలో నమోదుచేసి రేషన్ కార్డులను లబ్ధిదారులకు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ప్రతి రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం చౌక ధరల దుకాణాల ద్వారా ఉచితంగా పంపిణీ చేస్తుందని, లబ్ధిదారులు సన్నబియ్యంను సద్వినియోగం చేసుకోవాలని, సన్న బియ్యం పక్కదారి పట్టకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పుష్పలత, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆల్బర్ట్, పౌరసరఫరాల శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తింపు సంఘం ఏఐటీయూసీ యూనియన్ నాయకులతో స్ట్రక్చర్ మీటింగ్

**శ్రీరాంపూర్, జూలై 30, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో జనరల్ మేనేజర్ ఎం శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ, గుర్తింపు సంఘం ఏఐటియుసి యూనియన్ వారు గత 6 నెలలుగా విన్నవించిన సమస్యలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం ఎన్. సత్యనారాయణ, గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, ఏజీఎం ఫైనాన్స్ బీభత్స, ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి, ఏజెంట్లు కె.



రాజేందర్, శ్రీధర్, రవికుమార్, ఇందారం ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎ. వెంకటేశ్వర రెడ్డి, శ్రీరాంపూర్ ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ చిప్ప వెంకటేశ్వర్లు, డీజీఎం పర్సనల్ ఎస్. అనిల్ కుమార్, డీజీఎం ఐఈడి రాజన్న, డీజిఎం సివిల్ ఆనంద్ కుమార్, డివై పిఎం దేవేందర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ జి. అరుంధతి ఏఐటీయూసీ నాయకులు మోత్కూరు, కొమరయ్య, ప్రసాద్ రెడ్డి, సంపత్, జి. నర్సయ్య, యు. చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్య చేసుకుని విద్యార్థిని మృతి

### - శోకసంద్రంలో మృతురాలి తల్లితండ్రులు

**లక్షెట్టిపేట, జూలై 30, సూర్య క్రైమ్ న్యూస్ :**


పట్టణానికి చెందిన కొత్తపల్లి రమేష్ పెద్ద కూతురు సహస్ర(17) మంచిర్యాలలోని ఓ కళాశాలలో ఇంటర్ సెకండియర్ చదువుతోంది. పది రోజుల క్రితం సహస్ర పెద్దనాన్న మృతి చెందడంతో కుటుంబ సభ్యులంతా కలిసి మందమర్రికి వెళ్లి అక్కడే ఉంటున్నారు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం 10 గంటల సమయంలో సహస్రను ఆమె తండ్రి రమేష్ కళాశాలలో దించి వెళ్లాడు. సాయంత్రం 4 గంటల సమయంలో విద్యార్థిని సహస్ర కళాశాల భవనంపై నుంచి దూకింది. ఇది గమనించిన కళాశాల ప్రిన్సిపాల్, యాజమాన్యం వెంటనే సహస్ర తండ్రికి విషయం చెప్పి ఆమెను మంచిర్యాలలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సూచనల మేరకు మెరుగైన చికిత్స నిమిత్తం కరీంనగర్ లోని ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి రాత్రి మృతి చెందింది. ఆత్మహత్యకు కారణాలు తెలియలేదు. చేతికి వచ్చిన కూతురు ఇక లేదు రాదు అనే బాధతో గుండె బరువుతో కుటుంబం మరియు బందు మిత్రులంతా కన్నీరు మున్నిరవుతున్నారు. నా బిడ్డ లేదు అనే పదాన్ని ఎలా జీర్ణించుకోవాలి 17 ఏళు మా రెక్కలు ముక్కలు చేసుకొని కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చామని ఇప్పుడెలా తను లేదు అనే మాట ను ఊహించుకోవడం అంటూ మృతురాలి తల్లితండ్రులు శోకసంద్రంలో మునిగి పోయారు.



కొత్తపల్లి సహస్ర(ఫైల్ ఫోటో )

### మిగిలిన పాలిటెక్నిక్ సీట్ల భర్తీకి తక్షణ ప్రవేశం

**రెబ్బెన , జులై 30, సూర్య మేజర్ న్యూస్:**



సింగరేణి కాలరీస్ నస్పూర్‌లోని పాలి టెక్నిక్ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరంలో కౌన్సిలింగ్ అనంతరం మిగిలి ఉన్న సీట్లను తక్షణ ప్రవేశం కింద భర్తీ చేయనున్నారని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం విజయభాస్కర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ప్రవేశాల కోసం సింగరేణి ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల పిల్లలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వనున్నారు. కళాశాలలో మొత్తం మిగిలి ఉన్న సీట్లు సీట్లు 66 కాగా అందులో ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్ విభాగం సీట్లు -6 , మెకానికల్ సీట్లు -23, సివిల్ సీట్లు 27, మైనింగ్ సీట్లు - 10 ఖాళీగా ఉన్నాయన్నారు.

# బీఆరెస్ నేతలకు బడిత పూజ తప్పదు

## -కాంగ్రెస్ మహిళా నేతలు

**మంచిర్యాల టౌన్, జులై 30,సూర్య మేజర్ న్యూస్:**

మహిళలను అగౌరవ పరిచే విధంగా వ్యాఖ్యలు చేస్తే బీఆరెస్ నేతలకు బడిత పూజ తప్పదని కాంగ్రెస్ పార్టీ మహిళా నేత లు ఘాటుగా హెచ్చరించారు.బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహిళ కాంగ్రెస్ నాయకురాలు మాట్లాడారు.రాజకీయాల్లో ఉన్న మహిళల పట్ల పలుచన భావన బీఆరెస్ నేతల్లో జీర్ణించుకుపోయిందని మండిపడ్డారు.మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు మీ నాయకులకు మాట్లాడే విధానం,మహిళల పట్ల మర్యాద నేర్పాలని హితవుపలికారు.జిల్లా



కాంగ్రెస్ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ గురుంచి అప్పటి ఎమ్మెల్యే దివాకర్ రావు తనయుడు విజిత్ రావు తప్పుగా మాట్లాడినందున వారి ఇంటి ముందు నిరసన తెలిపామని గుర్తు చేశారు.నాలుగుసార్లు ఎమ్మెల్యేగా పని చేశామని చెప్పుకునే దివాకర్ రావు భావితరాలకు ఉపయోగపడే పథకం ఏమి తీసుకువచ్చారో బహిర్గతం చేయాలని సవాల్ విసిరారు.ప్రేమ్ సాగర్ రావు ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే మాతా,శిశు ఆసుపత్రికి అంకురార్పణ చేయగా ప్రస్తుతం పురోగతిలో ఉందని అన్నారు.పట్టణ వ్యాపార కూడళ్లను 78 కోట్లతో సుందరీకరణ చేస్తున్నారని వచ్చే నెలలో పనులు ఆరంభం అవుతాయని తెలిపారు.మహాప్రస్థానం నిర్మాణంతో పాటు రాళ్లవాగు కరకట్ట , వెంపల్లిలో పరిశ్రమల నిలయం ఇలా అనేక పథకాలు తీసుకువచ్చిన ఘన చరిత్ర ప్రేమ్ సాగర్ రావుదని అన్నారు.ప్రేమ్ సాగర్ రావు చేస్తున్న అభివృద్ధి పై అక్కసు వెల్లకక్కడం మానుకోవాలని సూచించారు.మంచిర్యాల లో గల్లీ లీడర్ కు అర్హత లేని వ్యక్తి ముఖ్యమంత్రి ని విమర్శించడం శోచనీయమన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షురాలు పెంట రజిత,పట్టణ అధ్యక్షురాలు హేమలత, సీనియర్ నాయకురాలు ఆర్కాల హేమలత,కాంగ్రెస్ నాయకురాలు,తదితరులు పాలుగోన్నారు.



# ఆత్మహత్యలు వద్దు.. జీవితాలు ముద్దు



### -చిన్నచిన్నకారణాలకే బలవన్మరణాలు
### - సమస్యలకు చావు పరిష్కారం కాదు
## - నేల రాలుతున్న యువతరం
### - అవగాహనతో ఆత్మహత్యల నివారణ సాధ్యం

**లక్షెట్టిపేట, జూలై 30, సూర్య మేజర్ న్యూస్**

ప్రత్యేక కథనం :

చిన్న చిన్న విషయాలకే జీవితాలను చిదిమేసుకుంటున్నారు. మరికొంతమంది ఆర్థిక ఇబ్బందులు, అప్పుల బాధ తాళలేక బలవన్మరణానికి పాల్పడుతున్నారు. క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయాలతో భార్య పిల్లలను రోడ్డు పాలు చేస్తున్నారు. ఇంటి పెద్ద దిక్కు కోల్పోవడంతో అనాథలుగా మిగిలి పోతున్నారు. పిల్లలు కూడా తెలిసి తెలియని వయసులో కొన్ని విషయాల పట్ల కనీస అవగాహన లేకుండా ఒత్తిడికి లోనై క్షణికావేశం లో తీసుకునే నిర్ణయాల వల్ల కన్న కలలను సాకారం చేసుకోలేక కన్నవారికి కన్నీళ్లు మిగిలిస్తున్నాయి.

### ఒక్కక్షణం ఆలోచిస్తే..

ఆత్మహత్యలకు పాల్పడేవారు 40 ఏళ్ల లోపు భవిష్యత్తు ఉన్నవారే. సమస్యలు వచ్చినప్పుడు నలుగురికి చెప్పుకోలేక సతమతమవుతూ క్షణికావేశంలో కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నారు. "బ్రతికి ఉంటే బలుసాకైనా తిని బతుకు వచ్చు" అన్న పెద్దల మాటను మరిచిపోతున్నారు. కట్టుకున్న భార్య పిల్లల రేపటి భవిష్యత్తు ఏమిటని ఆలోచించకుండా మరణాలను ఆశ్రయిస్తున్నారు. చావుతో సమస్య పరిష్కారం అవుతుందా.. అని వెనుక ముందు ఎలాంటి ఆలోచన చేయకుండా చిన్న వయసులోనే దూరం అవుతూ దుఃఖాన్ని మిగులుస్తున్నారు.

### మానవ సంబంధాలు దూరమై...

సమాజంలో రోజురోజుకు మానవ సంబంధాలు దూరం అవడం వల్ల మానసిక ఒత్తిడి పెరిగి ఆత్మహత్యలకు దారితీస్తున్నాయి. కొన్నేళ్ల క్రితంలాగా ఉమ్మడి కుటుంబాలు లేకపోవడం, కష్టాలు వస్తే ఓదార్చేవారు లేక, మన అనుకునే వాళ్ళు మనోధైర్యం కల్పించకపోవడం తోనే చాలామంది చిన్న చిన్న విషయాలకే ఆవేశానికి లోనై తనువు చాలిస్తున్నారు. కలల గూడు కట్టుకోలేదనో, పెళ్లి చేయాలనో, నచ్చిన కారు కావాలనో, భార్య కాపురానికి రావడం లేదనో, మద్యం మత్తులోనో, అప్పులు తీర్చలేననో.. ఇక పిల్లల విషయానికి వస్తే ఫోన్ కొనివ్వలేదని, బైక్ కొనివ్వలేదని, బలవంతంగా హాస్టల్ లో వేసారని, ఇంట్లో మందలించారని ఇలా తీవ్ర మనోవేదనకు గురవుతూ పురుగుల మందు తాగి, ఉరేసుకుని, బిల్డింగ్ పై నుండి దూకి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.

### 6 సంవత్సరాల పిల్లలతో మొదలు 60 సంవత్సరాల వృద్ధుల వరకు...

సమస్యల పరిష్కారానికి చావొక్కటే సరైన మార్గం అన్నట్టుగా క్షణికావేశంలో నిర్ణయాలు తీసుకుంటున్నారు. కానీ దాని వెనుక ఉండే క్షోభ ను గుర్తించలేక పోతున్నారు. సమస్యల పరిష్కారానికి అనేక మార్గాలున్నాయి అని నేటి మానవ సమాజం మరిచింది. ఎందుకంటే మనుష్యులతో కంటే ఫోన్లతో సహవాసం ఎక్కువైంది. ఒక మనిషి తన బాధను తనకు నచ్చిన మరో మనిషితో పంచుకుంటే మనసు తేలికపడటం తో పాటు సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. కానీ నేటి సమాజం 6 సంవత్సరాల పిల్లలతో మొదలు 60 సంవత్సరాల వృద్ధుల వరకు ఫోన్ కు బానిసలై మానవ సంబంధాలను తుంచుకుంటున్నారు.

### బాధ్యతలు మరుస్తున్నారు..

ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకుంటున్నాడంటే తన బాధ్యతలను మరువడమే దీనికి కారణం. బాధ్యతల గురించి జీవితం యొక్క విలువ గురించి తల్లిదండ్రులు తమ పిల్లలకి చెప్పకపోవడం, ఉపాధ్యాయులు విద్యార్థులకు తమ బోధించే పాఠాలతో జీవిత పాఠాలు నేర్పకపోవడం, ఒక మనిషి తనపై ఉన్న బాధ్యతల గురించి తెలియకుండా బ్రతకడమే... ఇకనైనా తల్లితండ్రులు, ఉపాధ్యాయులు, పోలీసులు, లాయర్లు, సామాజిక వేత్తలు ముందుకు వచ్చి ఆత్మహత్యల నివారణకై అవగాహన కార్యక్రమాలు చేసి మనిషిలో మనో ధైర్యాన్ని నింపాలని ప్రజలు కోరుకుంటున్నారు.



### ప్రతి సమస్యను మనో ధైర్యంతో ఎదుర్కోవాలి
### - రమణ మూర్తి,సర్కిల్ ఇన్స్పెక్టర్, లక్షెట్టిపేట.

ప్రతి సమస్యకు ఒక పరిష్కారం ఉంటుంది. సమస్యలతో సతమతమవుతున్న వారిని గుర్తించి మేము ఉన్నామని భరోసా ఇవ్వాలి.అలాగే మనోధైర్యం కల్పించాలి. సమస్య వచ్చినప్పుడు ఓర్పు సహనంతో ఎదుర్కోవాలి. మనసులోని బాధను ఇతరులతో పంచుకునే విధానాన్ని అలవరుచుకోవాలి. జీవితానికి సంబంధించిన నిర్ణయం తీసుకునే ముందు కని, పెంచిన తల్లితండ్రులను, భార్య/భర్త పిల్లలను దృష్టిలో ఉంచుకోవాలి. చిన్న వయసులో మద్యానికి బానిసగా మారకుండా తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి. సెల్ ఫోనుకు దూరంగా ఉండేలా,చెడు వ్యసనాలను మానుకునేలా ప్రోత్సహించాలి. ఒత్తిడికి గురి కాకుండా జీవనశైలిని మార్చుకోవాలి. ముఖ్యంగా మానవ సంబంధాలు, రక్త సంబంధాలు పెంచుకోవాలి.

### అవగాహనతో ఆత్మహత్యల నివారణ సాధ్యం.
### - ప్రదీప్ కుమార్, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి , లక్షెట్టిపేట.



చట్టాలపై అవగాహన లేకనే ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాల వల్ల పిల్లలు తల్లిదండ్రులకి, పెద్దలు పిల్లలకు జీవితాంతం క్షోభను మిగులుస్తున్నారు. ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి. సమస్య వచ్చినపుడు భయపడకుండా చట్టాన్ని ఆశ్రయించి సమస్యను పరిష్కరించుకోవాలి. మనిషి బ్రతకడానికి, సమస్యల పరిష్కారానికి అనేక చట్టాలు/మార్గాలు ఉన్నాయి. తొందరపడి క్షణికావేశంలో నిర్ణయాలు తీసుకోవద్దు. ప్రతి సమస్యను మనో ధైర్యం తో ఎదుర్కొని వద్ద చోటే లేది నిలబడతాను అనే దృఢ సంకల్పంతో ముందుకు వెళ్ళాలి.

### అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి
### - దుంపల రంజిత్, సీఐటీయు జిల్లా సెక్రటరీ, మంచిర్యాల



విద్యార్థులు, యువత చిన్న చిన్న విషయాలకే ఒత్తిడికి గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. తల్లితండ్రులు పిల్లలకు సమయాన్ని ఇచ్చి ప్రేమతో జీవితానికి సంబంధించిన మెలుకువలు నేర్పించాలి. ఉపాధ్యాయులు, సంక్షేమ అధికారులు ముందుకు వచ్చి విద్యార్థులు, యువత చేసుకుంటున్న ఆత్మహత్యల నివారణకై అవగాహన కార్యక్రమాలు చేపట్టి వారిలో ఆత్మ స్థైర్యాన్ని నింపాలి.

---

## సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి
### - ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్, జూలై 30, సూర్య మేజర్ న్యూస్ :**

నియోజకవర్గంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. బుధవారం అదిలాబాద్ రూరల్




మండలం దిమ్మ గ్రామంలో రహదారి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే పాయల్ శంకర్ భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. 7 లక్షల నిధుల వ్యయంతో నిర్మాణ పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే సమక్షంలో పలువురు బిజెపిలో చేరారు. దిమ్మ గ్రామాన్ని గత పాలకులు పట్టించుకోలేదని ఆరోపించారు. గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన తనకు అందరి సమస్యలు తెలుసునని పేర్కొన్నారు.తాను చేస్తున్న అభివృద్ధి పనులను చూడలేకనే కొంతమంది రకరకాలుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి మంత్రిగా, పదేళ్లు అధికారంలో ఉన్న వ్యక్తి ఎలాంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూమన్న. నరేష్ రెడ్డి. రమణ. అశోక్ రెడ్డి. రత్నాకర్ రెడ్డి. మయూర్ చంద్ర గ్రామస్తులు శ్రీనివాస్ రెడ్డి మహేందర్ రెడ్డి పసుపుల రాజు ఆలూరు రాయల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### బాలల అక్రమ రవాణా పై
## అవగాహన సదస్సు

**ఆదిలాబాద్, జూలై 30, సూర్య మేజర్ న్యూస్ :**

అదిలాబాద్ రైల్వే స్టేషన్ లో బాలల అక్రమ రవాణా అక్రమ రవాణా పై ష్యూర్




ఎన్జీఓ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పిల్లల అక్రమ రవాణా బాగా పెరిగిందని పిల్లలను ఎత్తుకెళ్లి వారితో బిక్షాటన మాదకద్రవ్యాల అక్రమరవాణా అవయవాల కోసం వినియోగిస్తున్నారని వారితో అసాంఘిక కార్యకలాపాలు చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలపై అవగాహన ఏర్పరచుకొని ప్రజలంతా జాగురుకతో ఉండాలని తెలిపారు. ఇటువంటివి సమాజంలో జరగకుండా అందరూ చూడాలన్నారు. ఇటువంటివి జరిగినప్పుడు వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ని సంప్రదించాలని పిల్లలపై ఎటువంటి అఘాయిత్యాలు జరిగిన ఆపదలో ఉన్న 1098 ని సంప్రదించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సి ఐ పద్మ , రైల్వే స్టేషన్ మాస్టర్ శియారాం,ఆర్పిఎఫ్ ఎస్ఐ వినోద్ పాటిల్, మిషన్ శక్తి కోఆర్డినేటర్ యశోద, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సతీష్ , ష్యూర్ ఎన్జీఓ కోఆర్డినేటర్ కె.వినోద్,ష్యూర్ ఎన్జీఓ సిబ్బంది కిరణ్, సౌజన్య, ఐసిపిసి సిబ్బంది కృష్ణవేణి చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది శ్రీకాంత్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

### పూర్తికాని డబుల్ బెడ్ రూమ్
## ఇల్లు నిర్మాణానికి చేపట్టాలి
### - జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం

**సిరికొండ,జూలై30, సూర్య మేజర్ న్యూస్**

సిరికొండ మండల కేంద్రంలో గత ప్రభుత్వంలో మంజూరైన డబుల్ బెడ్ రూమ్ ఇంకా పూర్తి కాలేదని మళ్ళీ నిర్మించాలని సిరికొండ బిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ పెంటన్న చిన్న రాజన్న సామాజిక కార్యకర్త స్వామి బుధవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దృష్టి కి తీసుకువెళ్లగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల త్వరలోనే మళ్ళీ టెండర్ వేసేలా చర్యలు తీసుకుంటామని లబ్ధిదారులకు నేరుగా ఇండ్ల కట్టుకుంటే వారికే బిల్లు



చేయించి ఇస్తామని జిల్లా కలెక్టర్ లబ్ధిదారులకు హామీ ఇచ్చారు జిల్లా కలెక్టర్ రాజర్షి షా కు పార్టీ నాయకులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు ధన్యవాదములు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెంటన్న మాజీ ఉపసర్పంచ్ చిన్న రాజన్న, సామాజిక కార్యకర్త స్వామి లబ్ధిదారులు గంగన్న, తదితరులు పాల్గొన్నారు.

మహిళా శ్రేయస్సుకు

# పెద్దపీట

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**



ప్రభుత్వం మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ అన్ని రంగాలలో మహిళల ప్రాతినిధ్యాన్ని ప్రోత్సహిస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్తో కలిసి జిల్లా మహిళా సమాఖ్య సభ్యులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఇందిరా మహిళా శక్తి సంబరాలు జిల్లాలో విజయవంతం చేయడం జరిగిందని, ప్రభుత్వం మహిళా సంక్షేమం, ఆర్థిక అభివృద్ధికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ అధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులలో జిల్లా మహిళా సమాఖ్య సభ్యులను భాగస్వామ్యులను చేసి వచ్చిన నిధులలో 3 శాతం కమీషన్ ఇవ్వడం జరుగుతుందని, దాదాపు 40 లక్షల రూపాయలు వస్తాయని తెలిపారు. వ్యవసాయ శాఖ ద్వారా చెన్నూర్కు డ్రోన్ స్ప్రేయర్ అందించి జిల్లా వ్యాప్తంగా ప్రణాళిక బద్ధంగా అవసరం ఉన్న రైతులు ఉపయోగించుకునే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మునగ సాగుపై ఆసక్తి ఉన్న మహిళలు తమ స్వంత భూమిలో పత్తితో పాటు అంతర పంటగా సాగు చేసుకోవచ్చని, తద్వారా ఎకరానికి లక్ష రూపాయల వరకు అదనపు ఆదాయం సమకూరుతుందని, అందుకు అవసరమైన విత్తనాలను ఉపాధిహామీ పథకం నర్సరీలో మొక్కలుగా పెంచాలని తెలిపారు. జిల్లాలో మరో 4 ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నామని, మహిళా సంఘాల ద్వారా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మొబైల్ ఫిష్ కార్యక్రమాన్ని హాజీపూర్ మండలంలో విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందని, భీమారం, బెల్లంపల్లి మండలాలకు 2 మంజూరు చేయడం జరిగిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. మహిళా సంఘాల అధ్వర్యంలో పెట్రోల్ బంక్ నిర్వహించేందుకు మందమర్రి మండలానికి మంజూరు చేయడం జరిగిందని, అనువైన స్థలాన్ని కేటాయించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, లీటరకు 2.5 రూపాయల వరకు కమీషన్ వస్తుందని తెలిపారు. బడి బయట పిల్లలు, మధ్యలో బడి మానివేసిన పిల్లలను తిరిగి పాఠశాలలో చేర్పించడం, 10వ తరగతి, ఇంటర్ అనుత్తీర్ణులైన వారికి ఓపెన్ 10వ తరగతి, ఇంటర్లలో పరీక్షలకు హాజరయ్యేలా అవగాహన కల్పించడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నారని, రాజీవ్ యువ వికాసం పథకంలో వాహనం తీసుకొని ఆసక్తి గల మహిళలు డ్రైవింగ్ శిక్షణ పొందాలని, మంచిర్యాల పట్టణంలోని పోలీస్ స్టేషన్ పక్కన గల జిల్లా సమాఖ్య కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి బజార్ మార్ట్ మహిళలు తయారు చేసే అన్ని రకాల ఉత్పత్తులు బ్రాండింగ్ విక్రయించాలని తెలిపారు. మహిళలు వ్యక్తిగతంగా చేసే పెద్ద వ్యాపారాలపై వచ్చే ఆదాయం నుండి కొంత శాతం జిల్లా / మండల సమాఖ్యకు అందించాలని, ఆ కమీషన్ను ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలకు సామాజిక కార్యక్రమాలకు వినియోగించాలని తెలిపారు. దండేపల్లి మండలంలోని రెబ్బెనపల్లి గ్రామంలో సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందని, మరొక ప్లాంట్ కు ప్రతిపాదనలు పంపించడం. జరిగిందని తెలిపారు. మహిళలు అన్ని రంగాలలో రాణించే విధంగా ప్రభుత్వం అవకాశాలు కల్పించడంతో పాటు ఆర్థిక చేయూత అందించి ప్రోత్సహిస్తుందని, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేని ప్రైవేట్ హాస్టల్స్ సీజ్ చేయాలి

**- మిమ్స్ హాస్టల్ ని సీజ్ చేసి యజమాన్యం పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి - సహస్ర కుటుంబానికి 50 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలి**

**- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ డిమాండ్**




**బెల్లంపల్లి, జూలై 30, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లావ్యాప్తంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టం వచ్చినట్లు ప్రైవేట్ హాస్టల్స్ పెట్టి విద్యార్థుల నుండి 3000 నుండి 10,000 వరకు హాస్టల్స్ ఫీజులు తీసుకుంటూ ప్రైవేట్ హాస్టల్స్ యాజమాన్యాలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని,ఇలాంటి అనుమతి లేని హాస్టల్లో పెట్టడం వల్ల విద్యార్థులకు ఏదైనా ప్రమాదం జరిగితే సంబంధిత అధికారులను పట్టించుకునే పరిస్థితి లేదని, కాబట్టి తక్షణమే అనుమతి లేని ప్రైవేట్ హాస్టల్స్ పై సంబంధిత మున్సిపల్ అధికారులు మరియు డిఐఈఓ కలెక్టర్ స్పందించి అనుమతి లేని ప్రైవేట్ హాస్టలను సీజ్ చేయాలని, అంతేకాకుండా నిన్న అనుమతి లేని మిమ్స్ హాస్టల్ ని నడుపుతున్న హాస్టల్లో కొత్తపల్లి సహస్ర ఇంటర్ సెకండియర్ చదువుతున్న విద్యార్థి మిమ్స్ యజమాన్య నిర్లక్ష్యం వల్ల హాస్టల్లో కిటికీ కి ఎటువంటి గ్రిల్స్ లేకపోవడంతో సహస్ర విద్యార్థిని కింద పడి చనిపోవడం జరిగిందని,ఈ విద్యార్థి చావుకి మిమ్స్ యజమాన్యం బాధ్యత వహించి విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని,దీనిపై జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి ఆ హాస్టల్ ని సీజ్ చేయాలని, యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, లేనియెడల అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నామని అన్నారు.

## పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

**- ఎంపిడివో ప్రవీణ్ కుమార్**

**వాంకిడి జూలై 30,సూర్య మేజర్ న్యూస్**

గ్రామాల్లో పారిశుద్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపిడివో ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపిడివో



కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు. ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షా కాలం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఆరోగ్య శాఖ అధికారులతో సమన్వయం చేస్తూ ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. క్రమం తప్పకుండా డ్రైడే నిర్వహించాలని, దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే గ్రామ పంచాయతీల వారిగా ఎలాంటి తప్పిదాలు లేకుండా ఓటర్ లిస్ట్ తయారు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి జావిద్, ఏపివో శ్రావణ్ కుమార్, ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అటవీ ఆంక్షలను విధించడాన్ని నిరసిస్తూ జన్నారంలో వంటా వార్పు

**జన్నారం, జూలై 30, సూర్య మేజర్ న్యూస్ :** కవ్వాల్ టైగర్ జోన్ లో అధికారులు విధించిన రకరకాల ఆంక్షలను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ గత 15 రోజులుగా అంబేద్కర్ విగ్రహం వద్ద శ్రీరాముల భూమాచారి, అజ్మీర బద్రీ నాయక్ లు చేపట్టిన రిలే దీక్షకు అఖిలపక్షం నాయకులు మద్దతు పలికారు. ఈ సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో వంట వార్పు నిర్వహించారు. ఈ కార్యక్రమంతో ఇరువైపుల వెళ్లే అన్ని రకాల వాహనాలు ఎక్కడికి ఎక్కడ నిలిచిపోయాయి. కొద్దిసేపు అటవీ అధికారులపై చేసిన నినాదాలతో హోరెత్తించాయి. సమాచారం అందుకున్న పోలీసులు అఖిలపక్ష నాయకులను నచ్చజెప్పి రాకపోకలను పునరుద్ధరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్, బిజెపి, సిపిఐ నాయకులు గుర్రం రాజారామ్ రెడ్డి, గుండవరపు మధుసూదన్ రావు, రాగుల సూర్యం, బాలసాని శ్రీనివాస్ గౌడ్, సుల్వ జనార్దన్, బాణావత్ రాములు నాయక్, రాగుల శంకర్, దాసరి తిరుపతి, లెక్కల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



**రానున్న గణపతి, నవరాత్రి ఉత్సవాలు, పంచాయితీ , మున్సిపాలిటీ**

# ఎన్నికలకు ప్రతి ఒక్కరు సంసిద్ధంగా ఉండాలి

**- రాత్రి సమయాలలో అనవసరంగా తిరిగే వారి పట్ల చట్టపరమైన చర్యలు- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్,సూర్య మేజర్ న్యూస్ :**




పోలీసు హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరంలో బుధవారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అధ్యక్షతన జిల్లా పోలీసు అధికారులతో నెలవారి నేర సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలలో పోలీసుల నమ్మకాన్ని పై మరింతగా పెంపొందించేందుకు పోలీసులు బాధ్యతగా వ్యవహరిస్తూ పోలీస్ స్టేషన్కు వచ్చిన ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ పరితగతిన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. పట్టణంలో రాత్రి సమయాలలో ప్రతిష్టంగా పెట్రోలింగ్ గస్తీ నిర్వహిస్తూ అనవసరంగా రోడ్లపై తిరిగే వారిని కట్టడి చేయాలని, రాత్రి సమయాలలో వ్యాపార సముదాయాలు మూసి వేసే విధంగా చూడాలన్నారు. రానున్న గణపతి నవరాత్రి ఉత్సవాలు మరియు పంచాయితీ, మున్సిపాలిటీ ఎన్నికలకు ప్రతి ఒక్కరు సంసిద్ధంగా ఉండాలని తెలిపారు. ప్రతి గ్రామాన్ని సందర్శిస్తూ పోలీసు మీ కోసం కార్యక్రమాలు నిర్వహిస్తూ పోలీసుల పట్ల నమ్మకం పెంపొందించే విధంగా కృషి చేయాలన్నారు. పోలీసులకు సంబంధించిన గ్రామాలలో ఎలాంటి సమస్యలున్న అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా గంజాయి మట్కా పేకాట లాంటివి నిర్వహించకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు.రాత్రిసమయాలలో అనుమానాస్పద వ్యక్తుల వేలిముద్రలను సేకరించాలని సూచించారు. గంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కష్టపడుతూ జిల్లా ను గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. గంజాయి సేవించే వారిని పండించే వారిని రవాణా చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తూ కేసులు నమోదు చేయాలని సూచించారు. కోర్టు కేసుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ న్యాయస్థానాల నందు శిక్షలు పడేవిధంగా దర్యాప్తులను చేయాలని సూచించారు. జిల్లాలో నమోదైన కేసుల ప్రస్తుత స్థితిగతులు కోర్టులలో చార్జ్ షీట్ దాఖలు చేయవలసిన కేసుల వివరాలు క్షుణ్ణంగా ప్రతి ఒక్క పోలీస్ స్టేషన్ అధికారితో అడిగి తెలుసుకుని కేసుల దర్యాప్త వివరాల పై సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బి సురేందర్ రావు, ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, హసీబుల్లా, సిహెచ్ నాగేందర్, కమతం ఇంద్ర వర్ధన్, ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు, డి సి ఆర్ బి, ఐటి కోర్, ఎస్బి, ఫింగర్ప్రింట్, కమ్యూనికేషన్, రిజర్వ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీలోకి చేరికలు

**కాసిపేట, జూలై 30,సూర్య మేజర్ న్యూస్**

బిజెపిలోకి పలువురు చేరినట్లు కాసిపేట బిజెపి మండల అధ్యక్షుడు సూరం సంపత్ తెలిపారు. మండలంలోని ధర్మారావు పేట గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు ముత్యాల నవీన్, దేవాపూర్ కు చెందిన ప్రశాంత్ లు బిజెపిలోకి చేరినట్లు ఆయన తెలిపారు. వీరికి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేష్ గౌడ్, రాష్ట్ర నాయకులు వేరబెల్లి రఘునాథ రావు కండువా కప్పి బిజెపిలోకి ఆహ్వానించినట్లు తెలిపారు.కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి పట్టి వెంకట కృష్ణ, కాసిపేట మండల ప్రధాన కార్యదర్శి దేవనూరి సంతోష్ కుమార్ పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదాల నివారణ

# అందరి బాధ్యత

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల బ్యూరో,సూర్య మేజర్ న్యూస్ :**

రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలు ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డి.సి.పి. ఎ.లాస్కర్ తో కలిసి పోలీసు, రవాణా, రోడ్లు-భవనాలు, పంచాయతీరాజ్, జాతీయ రహదారుల సంస్థ అధికారులు, ఆర్.టి.సి, అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రహదారులపై ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, ప్రమాదాలు జరిగే ప్రాంతాలు (బ్లాక్ స్పాట్) లను గుర్తించి వాహనదారులకు తెలిసే విధంగా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆప్టికల్ ఫైబర్ కేబుల్స్ ఏర్పాటు చేసే వారు సంబంధిత



మున్సిపాలిటీ / గ్రామపంచాయతీ / జాతీయ రహదారుల శాఖ అనుమతి పొంది రహదారులు, పైడ్లైన్లు దెబ్బతినకుండా పనులు చేయాలని తెలిపారు. రహదారులపై పశువుల వల్ల జరిగే ప్రమాదాలను నివారించేందుకు పశువులను చెన్నూర్లోని గోశాలకు తరలించాలని, మంచిర్యాలలో గోశాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడవడం, రోడ్డు భద్రతా నిబంధనలు ఉ ల్లంఘించడంపై కఠిన చర్యలు తీసుకోవాలని, మద్యం సేవించి వాహనం నడుపుతూ 2వ సారి పట్టుబడితే లైసెన్స్ రద్దు చేయాలని, ఈ సంవత్సరం జిల్లాలో 47 లైసెన్స్లను రద్దు చేయడం జరిగిందని తెలిపారు. భవనాలలో సెల్లార్న పార్కింగ్ కోసం మాత్రమే వినియోగించాలని, అద్దెకు ఇవ్వకూడదని తెలిపారు. జాతీయ రహదారి 63కి ఇరువైపులా షోల్డర్లు, వంతెనలు, కల్వర్టులకు పెయింటింగ్, క్రాస్-డ్రైనేజ్ వ్యవస్థ, నాలుగు వరుసల కాన్ఫిగరేషన్ నవీకరణ అంశాలపై పర్యవేక్షించాలని తెలిపారు. మూలమలుపులు, వేగనిరోధకాలు, వేగ పరిమితి, యు-టర్న్, ఇతర సూచికలను ఏర్పాటు చేసి



వాహనదారుల రక్షణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రహదారుల మరమ్మత్తులు జరిగే ప్రాంతాలలో సూచిక బోర్డుల ఏర్పాటు, ప్రమాదాల నియంత్రణలో భాగంగా విస్తృతస్థాయి తనిఖీలు చేపట్టాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు, ఇతర వాహనచోదకులు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో అవసరం ఉన్న ప్రాంతాలను గుర్తించి వాహనాల వేగ నియంత్రణ, సూచిక బోర్డులు, రేడియమ్స్, లైటింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, ఈ క్రమంలో అవసరమైన అటవీ అనుమతులు పొందాలని తెలిపారు. జిల్లాలోని జన్నారం, శ్రీరాంపూర్ ఆర్.టి.సి. బస్టాండ్లలో బస్సులు రోడ్డుపై నిలుపడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, బస్టాండ్ లోపలికి వెళ్ళి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశంవారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, జైపూర్, బెల్లంపల్లి ఎ.సి.పి.లు ప్రకాష్, వెంకటేశ్వర్లు, రవికుమార్, జిల్లా రవాణా అధికారి సంతోష్ కుమార్, రోడ్లు-భవనాలు, జాతీయ రహదారుల సంస్థ అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, పోలీసు శాఖల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక చేరికలు లక్ష్యంగా స్యాచురేషన్ క్యాంప్

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కరీంనగర్ ప్రాంతీయ మేనేజర్ అపర్ణారెడ్డి**

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**

ఆర్థిక చేరికలు లక్ష్యంగా దేశ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో స్యాచురేషన్ క్యాంపులను సెప్టెంబర్ 30వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కరీంనగర్ ప్రాంతీయ మేనేజర్ అపర్ణారెడ్డి తెలిపారు. బుధవారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేట గ్రామంలోని రైతు వేదికలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, వివిధ బ్యాంకుల మేనేజర్లతో కలిసి శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాంతీయ మేనేజర్ మాట్లాడుతూ డిపార్ట్మెంట్ అఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ (డి.ఎఫ్.ఎస్.) ఆదేశాల ప్రకారం ఆర్థిక చేరికలు లక్ష్యంగా స్యాచురేషన్ క్యాంపులను దేశ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా గ్రామస్తులకు బ్యాంకింగ్ సేవలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రతి ఒక్కరు బ్యాంక్ ఖాతా కలిగి ఉండాలని, అర్హులైన వారు భీమా పథకాలలో చేరాలని, ఉపాధిహామీ పథకం కార్మికులకు ప్రధానమంత్రి ఎస్.బి.వై.భీమా చేయాలని తెలిపారు. ప్రధానమంత్రి జన్ధన్ యోజన ద్వారా ప్రతి ఒక్కరికి జీరో బ్యాలెన్స్ ఖాతా తెరవడానికి అవకాశం కల్పించడం జరిగిందని, ఈ ఖాతాలతో ఎ.టి.ఎం.ల ద్వారా 2 లక్షల ప్రమాధ భీమా రక్షణ కల్పించడం జరుగుతుందని,పి. ఎం. ఎస్.బి.వై.లో




20 రూపాయల వార్షిక ప్రీమియంతో ప్రమాద మరణానికి 2 లక్షల భీమా, పి.ఎం.జె.జె.బి.వై.లో 436 రూపాయల వార్షిక ప్రీమియంతో సహజ మరణానికి 2 లక్షల భీమా, ఎ.పి.వై. నెలవారి పెన్షన్ పథకంలో నెలకు 1 వేయి రూపాయల నుండి 5 వేల రూపాయల వరకు పెన్షన్ (వయస్సు ఆధారంగా ప్రీమియం) పొందవచ్చని తెలిపారు. ఆర్.బి.ఐ, మార్గదర్శకాల ప్రకారం ప్రతి 2,8,10 సంవత్సరాలకు కె.వై.సి. అప్డేట్ చేసుకోవాలని, బి.సి. పాయింట్లు, బ్యాంక్ శాఖలు, ఎ.టి.ఎం., ఇంటర్నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ ద్వారా ఆర్మ్-కె.వై.సి. చేసుకోవచ్చని తెలిపారు. డిజిటల్ లావాదేవీలు పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ భద్రత అవసరమని,బ్యాంకింగ్, వ్యక్తిగత సమాచార రక్షణ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, బ్యాంక్ సంబంధిత ఓ.టి.పి., పాస్వర్డ్, ఎ.టి.ఎం. పిన్ ఎవరితో పంచుకోవద్దని తెలిపారు. రైతులకు, వ్యాపారులకు, మహిళా స్వయం సహాయక సంఘాలకు అవసరమైన రుణ సదుపాయాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అనంతరం స్వయం సహాయక సంఘాలకు 1 కోటి 50 లక్షల రూపాయల రుణం చెక్కును అందజేశారు. హాజీపూర్కు చెందిన బ్యాంక్ ఖాతాదారు కంకుల లచ్చయ్య అనారోగ్యంతో మృతి చెందగా పి.ఎం.జె.జె.బి.వై. భీమా పథకంలో సభ్యుడు కావడంతో 2 లక్షల రూపాయల భీమా మొత్తాన్ని నామినీ కంకుల పోచయ్యకు అందించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కృష్ణ, ఎ.పి.ఎం.రాజన్న,బ్యాంక్అధికారులు అభిమన్యు, సతీష్ సి.ఎఫ్.ఎల్. కౌన్సిలర్లు,స్వయం సహాయక సంఘాల మహిళలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.




బాలల అక్రమ రవాణా పై

# అవగాహన సదస్సు

**అదిలాబాద్, జూలై 30, సూర్య మేజర్ న్యూస్ :**

అదిలాబాద్ రైల్వే స్టేషన్ లో బాలల అక్రమ రవాణా అక్రమ రవాణా పై ష్యూర్ ఎన్జీఓ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.... పిల్లల అక్రమ రవాణా బాగా పెరిగిందని పిల్లలను ఎత్తుకెళ్లి వారితో బిక్షాటన మాదకద్రవ్యాల అక్రమరవాణా అవయవాల కోసం వినియోగిస్తున్నారని వారితో అసాంఘిక కార్యకలాపాలు చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలపై అవగాహన ఏర్పరచుకొని ప్రజలంతా జాగురుకతో ఉండాలని తెలిపారు. ఇటువంటివి సమాజంలో జరగకుండా అందరూ చూడాలన్నారు. ఇటువంటివి జరిగినప్పుడు వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ని సంప్రదించాలని పిల్లలపై ఎటువంటి అఘాయిత్యాలు జరిగిన ఆపదలో ఉన్న 1098 ని సంప్రదించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సి ఐ పద్మ , రైల్వే స్టేషన్ మాస్టర్ శియారాం , ఆర్పిఎఫ్ ఎస్ఐ వినోద్ పాటిల్, మిషన్ శక్తి కోఆర్డినేటర్ యశోద, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సతీష్ , ష్యూర్ ఎన్జీఓ కోఆర్డినేటర్ కె.వినోద్ , ష్యూర్ ఎన్జీఓ సిబ్బంది కిరణ్, సౌజన్య, ఐసిపిసి సిబ్బంది కృష్ణవేణి చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది శ్రీకాంత్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల వేలంపాట

**లక్షెట్టిపేట, జూలై 30, సూర్య మేజర్ న్యూస్ :**

పట్టణంలోని ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో బుధవారం ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వాహనాలకు వేలంపాట నిర్వహించామని మంచిర్యాల ఎక్సైజ్ సూపరింటెండెంట్ నందగోపాల్ పేర్కొన్నారు. 14 వాహనాలకు ప్రభుత్వం మద్దతు ధర 90 వేలకు గాను ఎక్సైజ్ వేలంలో పాల్గొన్నవారు. 35 వేలకు రూపాయలు అధికంగా పాట పాడి ఒక లక్ష ఈరవై ఐదు వేలకు 14 వాహనాలు వేలంపాటలో పాడి తీసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట ఎక్సైజ్ సీఐ సమ్మయ్య , ఎస్ఐ మౌనిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీలో వరుస ఘటనలు బాధాకరం...బుట్టి శివ

**ఆదిలాబాద్,జూలై30,సూర్య మేజర్ న్యూస్**

ఎంబిబిఎస్ శిక్షణ పొందుతున్న విద్యార్థులకు ఆదిలాబాద్ మెడికల్ కాలేజీలో రక్షణ కరువైందని బిఆర్ఎస్వీ జిల్లా కన్వీనర్ శివకుమార్ అన్నారు. వరుస ఘటనలతో విద్యార్థ విద్యార్థులు భయాందోళన మధ్య బిడ్డలు కొనసాగించాల్సి వస్తుందన్నారు.. ఆదిలాబాద్ రిమ్స్ మెడికల్ కాలేజీలో చౌదరి అనే ఎంబిబిఎస్ సెకండియర్ విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడంపై బి ఆర్ ఎస్ విద్యార్థి మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. బి ఆర్ ఎస్ పార్టీ . సీనియర్ నాయకులతో



కలిసి బాయ్స్ హాస్టల్ సందర్శించారు. సూసైడ్ చేసుకున్న గదితో పాటు హాస్టల్లోని వివిధ భాగాలను పరిశీలించారు.. ఎంబిబిఎస్ చదువుతున్న విద్యార్థులకు ఉండాల్సిన కనీస వసతులు హాస్టల్లో లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు... బి ఆర్ ఎస్ వి విద్యార్థి విభాగం కన్వీనర్ బుట్టి శివకుమార్ మాట్లాడుతూ చనిపోయిన విద్యార్థి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. విద్యార్థి మృతి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని మృతుడి కుటుంబానికి 50 లక్షల ఎక్స్గ్రేషాను ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మెడికల్ కాలేజీ పై ప్రత్యేక సందర్శన చేస్తూ ఎంబిబిఎస్ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.. నేడు కాలేజీ పై వివక్షకు గురిచేస్తూ గతంలో మెడకో విద్యార్థులపై బయట వ్యక్తులు దాడి చేయడం వంటి సంఘటన కూడా చోటు చేసుకోవడం మళ్లీ విద్యార్థి సూసైడ్ చేసుకోవడం ప్రభుత్వ పూర్తి అసమర్థత వ్యక్తం అవుతుంది అన్నారు..రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఎగ్జామ్స్ కు ప్రిపేర్ అయ్యేలా సమయాన్ని పెంచాలని డిమాండ్ చేశారు.తక్షణం కాలేజీపై ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి విద్యార్థులు కావలసిన కనీస వసతులను పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలన్నారు.. ఇజ్జగిరి నారాయణ,.సాజితోద్దీన్,బుట్టి శివ,వాగ్మారె ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

## ఆర్ఎంపీ, పీఎంపీ మండల అధ్యక్షుడిగా ఆదే నాందేవ్ ఎన్నిక

**కౌటాల 30 జూలై సూర్య మేజర్ న్యూస్**

మండలంలో ఆర్ఎంపి, పియంపి సంఘం ఎన్నికలు బుధవారం శాంతియుతంగా నిర్వహించినారు. ఈ ఎన్నికలు జిల్లా గౌరవ అధ్యక్షులు జి.లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి. సంఘ సభ్యుల సమక్షంలో జరిగిన ఈ ఎన్నికల్లో మండల అధ్యక్షునిగా ఆదే నాందేవ్ ను ఏకగ్రీవంగా



ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జి.లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ, సంఘం ఐక్యతగా ముందుకు సాగాలి. సభ్యుల సమస్యల పరిష్కారానికి నూతన నాయకత్వం కృషి చేయాలి అని సూచించారు. మండల అధ్యక్షుడిగా ఎన్నికైన ఆదే నాందేవ్ మాట్లాడుతూ, సంఘానికి సేవ చేయడం నా ప్రథమ బాధ్యత. వైద్యుల సంక్షేమం కోసం నిబద్ధతతో పనిచేస్తాను అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన సంఘ సభ్యులు ఆర్ఎంపీ పీఎంపీ లు పాల్గొని కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు.

## కంది రాజనర్సక్క కుటుంబాన్ని పరామర్శించిన మాజీమంత్రి

**రామకృష్ణాపూర్, జులై 30, సూర్య మేజర్ న్యూస్**

తొలితరం మహిళ ఉద్యమ నాయకురాలు కంది రాజనర్సక్క ఇటీవల అనారోగ్యంతో మరణించిన నేపథ్యంలో వారి కుటుంబానికి ఆప్త మిత్రుడైన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ స్థానిక రామాలయం దగ్గర వారి నివాసానికి విచ్చేసి కామ్రేడ్ రాజనర్సక్క చిత్రపటానికి అంజలి ఘటించి వారి కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు, ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ..సింగరేణి ప్రాంత విప్లవ మహిళా ఉద్యమంలో తొలితరం నాయకురాలు కంది రాజనర్సక్క అని అన్నారు, ఆనాటి సిపిఐ (యం యల్ ) ఆధ్వర్యంలో జరిగిన అనేక పోరాటల్లో తన భర్త కంది రాజారత్నం వెంటే నడిచింది అని అన్నారు, ఆనాడు ప్రజాక్షేత్రంలో అనేక ఉద్యమాలకు శ్రీకారం చుట్టి మేడారం అసెంబ్లీ స్థానానికి అదేవిధంగా పెద్దపల్లి పార్లమెంట్ స్థానానికి కూడా పోటీ చేయడం జరిగిందని తెలిపారు, ఇంత గొప్ప చరిత్ర కలిగిన ఈ మహా నాయకురాలి ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్, కెంగర్ల మల్లయ్య, కనకం శ్యాం, బోనగిరి నర్సింగ్, బంగార్ పాండు, మోహన్, బడికేల సంపత్, మాజీ బిఅర్ ఎస్ కౌన్సిలర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు వృద్ధుడి మృతి

**లక్షెట్టిపేట, జూలై 30, సూర్య క్రైమ్ న్యూస్ :**

మున్సిపాలిటీ లోని ఇటిక్యాలకు చెందిన గరిగే రాజలింగుఏ కొత్త రాజలింగు అనే 76 సంవత్సరాల వృద్ధుడు ప్రమాదవశాత్తు ఇంటి సమీపంలోని బావిలో పడి మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై సురేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మృతునికి వయస్సు పైబడడంతో మతిస్థిమితం సరిగ్గాలేదు. అంతే కాకుండా గత 4నెలల నుండి మూర్ఛ వ్యాధితో అవస్థపడగా ఆసుపత్రుల్లో చూపించి మందులు వాడిన నయం కావడంలేదు. ఈనెల 29న మధ్యాహ్నం ఇంటినుండి బయటికి వెల్లి తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబీకులు వెతికిన ఆచూకీ దొరకలేదు. ఈరోజు ఉదయం బావిలో శవం కనిపించగా కుటింబీకులు గుర్తించి బావిదగ్గరకు వెళ్లగా ప్రమాదవశాత్తు బావిలో పడి చనిపోయినట్లు మృతుని కూతురు పద్మ పిర్యాదు చేయగా కేసు దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్సై సురేష్ తెలిపారు.



## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలి

### -సింగరేణి కాలరీస్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో డైరెక్టర్ 'పా' కొత్తగూడెం లో మెమోరండం

### -ఎస్సిసిడబ్ల్యూ-ఐఎఫ్టియు

**శ్రీరాంపూర్, జూలై 30, సూర్య మేజర్ న్యూస్:**

సింగరేణి వ్యాప్తంగా సుమారు 30 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు అతి తక్కువ వేతనాలతోని విధులు నిర్వహిస్తున్నారు. ఈ కార్మికుల వేతనాలు పెంచాలని మంగళవారం రాత్రి డైరెక్టర్ పా కు కొత్తగూడెంలో రాష్ట్ర కమిటీ ఆధ్వర్యం లో మెమొరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డి. బ్రహ్మానందం (ఎస్సిసిడబ్ల్యూ-ఐఎఫ్టియు) సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఎస్సిసిడబ్ల్యూయు-ఐఎఫ్టియు) ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేస్తున్నప్పటికీ సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు పెంచడం లేదు. కనుక ఇప్పటికైనా తక్షణమే సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల



వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తున్నాం. అన్నారు అదేవిధంగా సింగరేణిలో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులకు సిఎంపిఎఫ్ వివరాలను ఆన్లైన్ చేస్తానని హామీ ఇచ్చి ఇప్పటివరకు సింగరేణి యాజమాన్యం ఆన్లైన్ చేయలేదు, లెక్కలు చూపించడం లేదు. గత నాలుగు సంవత్సరాలుగా సీఎంపిఎఫ్ చిట్టీలు గాని బుక్స్ గాని ఇవ్వడం లేదు. అదేవిధంగా 2022 సెప్టెంబర్ లో సింగరేణి యాజమాన్యం విడుదల చేసిన సర్కులర్ ప్రకారంగా కొన్ని ప్రాంతాలలో కాంట్రాక్ట్ కార్మికులకు కాంట్రాక్టర్లు మొదటి వారంలో వేతనాలు చెల్లించడం లేదు. మొదటి వారంలో వేతనాలు చెల్లించని కాంట్రాక్టర్ల పైన చర్యలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా సింగరేణి వ్యాప్తంగా సుమారు 210 మందికి పైగా సులభ్ కాంప్లెక్స్ లలో పనిచేసే వర్కర్స్ కు సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సంస్థ ఈఎస్ఐ, ఈపిఎఫ్, బోనస్, అమలు చేయడం లేదు కనుక ఈ సంస్థ అగ్రిమెంటును తక్షణమే రద్దుచేసి సింగరేణి యాజమాన్యం ఈఎస్ఐ - ఈపిఎఫ్, బోనస్ అమలు చేసే సంస్థకు టెండర్ ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సిసిడబ్ల్యూ-ఐఎఫ్టియు నాయకులు ఎం.డి రాశుద్దిన్ రాష్ట్ర అధ్యక్షులు, ఏ వెంకన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎన్ సంజీవ్ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

## నిధులు తేచ్చేది మేమే పథకాలు ఇచ్చేది మేమే

### -కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పై ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అవాకులు సేవాకులు మానుకోవాలి

### -అదిలాబాద్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నరసయ్య

**నేరడిగొండ జులై 30 సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల్లోనే 10 సంవత్సరాల అభివృద్ధి జరిగిందని అదిలాబాద్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నరసయ్య అన్నారు. బోథ్ నియోజకవర్గం లోనే 10 సంవత్సరాల అభివృద్ధి జరిగిందని, కెసిఆర్ ప్రభుత్వం చేసిన ధ్వంసాన్ని పూడ్చగలిగామని విలేకరుల సమావేశంలో చెప్పారు. అలాగే 18 నెలల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన బాగుందని నియోజకవర్గ ప్రజలు చెబుతున్నారని అన్నారు, ఎన్నడు లేని విధంగా రైతులు వ్యవసాయ పనులకు పంట చేండ్లకు వెళ్ళటానికి పొలం బాట లో రోడ్లు వేచారని అన్నారు, పట్టణాలు గ్రామాలలో సిసి రోడ్లు డ్రైనేజీలు ఆర్ అండ్ బి మరియు పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో బీటీ రోడ్లు పోడు భూముల,



ఆదివాసుల వ్యవసాయ సహకారం కై సోలార్ మోటార్ పంప్ సెట్లు ఇచ్చారని అన్నారు, అలాగే మహిళలకు ఉచిత ప్రయాణం, నూతన రేషన్ కార్డులు,రైతులకు భూభారతి చట్టం, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా నిధులు, అంగన్వాడి కేంద్రాల మంజూరు గ్రామపంచాయతీలకు పక్క భవనాల మంజూరు చేస్తుందని అన్నారు, బోథ్ నియోజవర్గానికి వచ్చే ప్రతి పైసా కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని దేనిని అన్నారు, కానీ టిఆర్ఎస్ పార్టీనాయకులు కామే తెచ్చామని డంబికాలు పలుకుతున్నారని మల్లెపూల నరసయ్య అన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని అన్నారు. నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు మండలాలకు సమన్యాయం జరిగే విధంగా ప్రభుత్వ పథకాల అందిస్తామని ఆదిలాబాద్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూలు నరసయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, బోథ్ బ్లాక్ ఆత్మ కమిటీ గొర్ల రాజు యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల సంటి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి, బజార్ హ త్నూర్ మండల అధ్యక్షులు జల్కే పాండురంగ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సుద్దుల అరుణ్ రెడ్డి, నేరడిగొండ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు హిరాసింగ్, షేక్ ఆబూద్, సద్దాం, గాజుల అశోక్, కిషన్, సీనియర్ నాయకుడు శివుడు, యూసుఫ్, తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## నేటి నుంచి ప్రారంభం కానున్న ఆకాంక్ష హ్యాట్ హస్తకళల ప్రదర్శన కార్యక్రమాలు

### -స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**నిర్మల్ జూలై 30, సూర్య మేజర్ న్యూస్**

పట్టణంలోని అంబేద్కర్ భవనంలో నేటి నుంచి (జూలై 31, గురువారం) ఆకాంక్ష హ్యాట్ పేరుతో హస్తకళల ప్రదర్శన, కార్యక్రమాలు ప్రారంభమవుతాయని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం నీతి ఆయోగ్ ఆకాంక్ష హ్యాట్ కార్యక్రమాలలో భాగంగా నిర్వహించబడుతుందని తెలిపారు. ఆగస్టు 4వ తేదీ వరకు 5 రోజుల పాటు జరుగనున్న ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు స్వయంగా తయారు చేసిన హస్తకళల ఉత్పత్తులను ప్రదర్శించి, విక్రయించనున్నారని తెలిపారు. కార్యక్రమ ప్రారంభోత్సవానికి జిల్లా



కలెక్టర్, ఖానాపూర్ శాసనసభ్యులు, జిల్లా అధికారులు, ఇతర విశిష్ట అతిథులు హాజరవుతారని చెప్పారు. గతంలో పెంబి మండలంలో నిర్వహించిన నీతి ఆయోగ్ ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమంలో హెల్త్ అండ్ న్యూట్రిషన్ విభాగంలో ప్రదర్శించిన అత్యుత్తమ సేవలకు గాను జాతీయ స్థాయిలో కాంస్య పతకం లభించిందని అదనపు కలెక్టర్ తెలిపారు. దీనిని పురస్కరించుకుని రేపటి ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాంస్య పతక విజేతలైన పెంబి మండల అధికారులు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు, స్వయం సహాయక మహిళలు. ఇతర ఫ్రంట్లైన్ సిబ్బందిని జిల్లా స్థాయిలో సన్మానించనున్నట్టు వెల్లడించారు. ఈ ఘనత జిల్లాకు గర్వకారణమని, వారి సేవలను గుర్తించి రాష్ట్ర స్థాయిలో జరగబోయే ప్రశంసా కార్యక్రమంలో జిల్లా ప్రతినిధులు పాల్గొననున్నారని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని కోరుతూ, జిల్లా ప్రజలు హస్తకళల ప్రదర్శనను ప్రోత్సహించాలని అదనపు కలెక్టర్ కోరారు.

## డబుల్ బెడ్ రూములలో అనర్హులను తొలగించాలని ఎమ్మెల్యేకు వినతి

**ఖానాపూర్ జూలై 30 సూర్య మేజర్ న్యూస్**

ఖానాపూర్ పట్టణ శివారులో నిర్మించిన డబుల్ బెడ్రూంలో గల అనర్హులను తొలగించి, నిరుపేదలైన అర్హులకు వాటిని కేటాయించాలని పట్టణంలో ర్యాలీ నిర్వహించి, ధర్నా చేసి, స్థానిక ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ కు వినతి పత్రం సమర్పించినారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ డబుల్ బెడ్ రూమ్ దరఖాస్తుదారులతో మాట్లాడుతూ సర్వే సమగ్రంగా చేయించి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఖానాపూర్ డివిజన్ కార్యదర్శి సునారికారి రాజేష్, ఎం సి పి ఐ యు జిల్లా కార్యదర్శి అల్లెపు పీటర్, బహుజన కమ్యూనిస్ట్ పార్టీ జిల్లా కార్యదర్శి పసుపుల వెంకన్న, ఎం సి పి ఐ యు జిల్లా సహాయ కార్యదర్శి సురేందర్, ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షుడు దుర్గం లింగన్న, డబుల్ బెడ్ రూమ్ దరఖాస్తుదారులు రాధా, శిరీష, కవిత, స్వప్న, పద్మ, సునీత, గౌస్, తదితరులు ఉన్నారు.

